పరిహారం అందజేత

నాయుడుపేట: మున్సిపాలిటీలోని విన్నమాల వార్డు పరిధిలో బుధవారం వరద బాధితులకు పరిహారం అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక చేతులు మీదుగా బాధితులకు నగదు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కౌన్సిలర్ ఆర్ సరిత, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

భావితరాల బంగారు భవితకు పునాది

చిట్టమూరు: సీఎం జగన్‌మోహన్ రెడ్డి భావితరాల బంగారు భవిష్యత్‌కు పునాది వేసే దిశగా అడుగులు వేస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఈశ్వరవాక సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, బంగారమ్మ, సచివాలయ కన్వీనర్ వైసీ పుట్టబాబు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు చినపాపయ్య, బంగారయ్య పాల్గొన్నారు.

మేట్లను శిక్షణకు తీసుకురావాలి

చిల్లకూరు: ఉపాధి హామీ మేట్లను శిక్షణ తరగతులకు తీసుకురావాల్సిన బాధ్యత క్షేత్ర సహాయకులదేనని ఏపీఓ గిరిబాబు సూచించారు. ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం ఆయన మండలంలోని క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు.

రాపూరులో సైన్స్ ఫేర్

రాపూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థాయిలో బుధవారం సైన్స్‌ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల హెచ్‌ఎం బాలసుబ్రమణ్యం తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాల్లో మూడు ఉత్తమ నమూనాలను మండల స్థాయికి ఎంపిక చేశామన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, సురేంద్ర పాల్గొన్నారు.

సత్తా చాటాలి

పెళ్లకూరు: యువత ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీల్లో సత్తా చాటాలని జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ సురేష్‌బాబు, తహసీల్దార్ రామయ్య పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

చిల్లకూరు: మార్కెట్ ధర కన్నా తక్కువకు ఆర్బీకేల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేశారు. మండలంలోని అన్ని ఆర్బీకేల్లో బుధవారం రైతులకు యూరియా అందజేశారు. ఏఓ గూడూరు భవాని పాల్గొన్నారు.

రైతు డిపోల పరిశీలన

మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రైతు డిపోలను (ఎరువుల దుకాణాలు) బుధవారం గూడూరు ఏడీఏ గోపీనాయక్ పరిశీలించారు. అక్కడ రైతులకు విక్రయించే ఎరువులు, పురుగు మందులు, ఎంత మేరకు స్టాక్ ఉందన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్రంలో సుపరిపాలన

వెంకటగిరిరూరల్: రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పట్టణం కన్వీనర్ జి ఢిల్లీబాబు, కౌన్సిలర్లు గోపాలకృష్ణ, శంకరయ్య, శివ, వహిద, కళ్యాణి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

రానున్న ఎన్నికల తరణంలో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్‌జేఆర్ భవనంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నేతలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ పీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం

జగనన్నను రాష్ట్రానికి మళ్లీ సీఎం చేసుకుందామని,



బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

ఈ మేరకు ప్రతి ఒక్క వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని నేదురుమల్లి అన్నారు. ఎన్‌జేఆర్ భవనంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్లు, కో-కన్వీనర్లలతో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సోషల్‌మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సజ్జల భార్గవ్‌రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్ జరిపారు. సురేష్‌రెడ్డి, కిషోర్, శ్రీకాంత్, రాకేష్, గణేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆస్పత్రి అభివృద్ధికి కృషి

గూడూరురూరల్: పట్టణంలోని ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. ఏరియా ఆస్పత్రిలో బుధవారం నిర్వహించిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, ఆస్పత్రి కమిటీ సభ్యులు కొండారెడ్డి పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

తాళ్లమ్మ ఆలయ ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే సొంత నిధులు రూ.లక్షతో ప్రహరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

ఆలయ నిర్మాణానికి టీటీడీ సాయం

పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరులో నూతనంగా నిర్మించనున్న సీతారామాలయ నిర్మాణానికి తిరుమల, తిరుపతి దేవస్థానం ఆర్థిక సాయం అందించనున్నట్లు ఎన్‌డీసీసీబీ చైర్మన్ కే సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతోపాటు తిరుపతికి వెళ్లి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని కలిశారు. సీతారామాలయం జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో తొలగించడంతో నూతన ఆలయ నిర్మాణం కోసం సాయం కోరినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తామని కరుణాకర్‌రెడ్డి హామి ఇచ్చినట్లు చెప్పారు.

ఎరువుల పంపిణీ

దక్కిలి: మండలంలోని నాగవోలు ఆర్బీకేలో ఏడీఏ నాగార్జునసాగర్ రైతులకు సబ్సిడీ ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంల్లో అన్ని రకాలు సేవలు అందిస్తున్నామని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

పెళ్లకూరు: ప్రజా సమస్యలు పరిష్కరించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పెళ్లకూరులోని చాగణం ట్రస్టు ప్రాంగణంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి అర్జీదారులు తరలివచ్చి పలు సమస్యలపై అధికారులకు విన్నవించారు. జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, నాయకులు లింగమనాయుడు, రఘునాయుడు, బాలసుబ్రమణ్యం, మోహన్, కృష్ణయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

సురక్ష బ్రోచర్లు పంపిణీ

రాపూరు: మండలంలోని శానియిపాళెం, ఆదురుపల్లె పంచాయతీల్లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ బ్రోచర్లను పంపిణీ చేసినట్లు వేపినాపి పీహెచ్‌సీ వైద్యులు సూర్యధర్మేంద్ర తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచడంపై అవగాహన కల్పించామని చెప్పారు. త్వరలో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యశ్రీ కొత్త కార్డులను పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.



